



ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

ఆదివారం 5-4-2026 పేజీలు : 11


వరంగల్ ఏప్రిల్ 4

జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. పోలీసు రికార్డుల ప్రకారం సరాసరి రోజుకు రెండు ప్రమాదాలు, ఇద్దరు గాయాలపాలవుతున్నారు. అనధికారికంగా ప్రమాదాల సంఖ్య, గాయపడినవారి సంఖ్య నాలుగురెట్లు ఉంటుంది. కారు, బైక్, ఆటో ఇలా వాహనం ఏదైనా.. అతి వేగం అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నది. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా సమన్వయం కొరవడినట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రమాదాల నివారణకు రహదారులపై మద్యం షాపులు, బెల్ట్‌షాపులు నియంత్రించాల్సిన అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల దూరం వరకు మద్యం షాపులు ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనపడటం లేదు. ఇంకోవైపు ఓవర్‌లోడ్‌తో వెళుతున్న ఇసుక, గ్రానైట్ లారీలు, ఆటోలపై చూసీచూడనట్లుగా రవాణాశాఖ వ్యవహరిస్తున్నది. నిత్యం వందలాది ఇసుక లారీలు, గ్రానైట్ లారీలు అధికలోడ్‌తో రవాణా సాగిస్తున్నప్పటికీ ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడంం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




- జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య - అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడమే ప్రధాన కారణం

## పాఠశాలలో విద్యా ప్రమాణాల
# పెంపుపై ప్రత్యేక దృష్టి


7 లో..


### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :

పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని బండ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.






## మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- డీపీఓ కల్పన, ఏఈ పబ్లిక్ హెల్త్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎఈ సురేందర్,ఆర్డీఓ ఉమారాణి


మిగతా 11లో...

# విద్యార్థులకు కలెక్టర్ విద్యా బోధన

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా-కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**లింగాల గణపురం, ఏప్రిల్, 4 (ప్రజాజ్యోతి):** పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండలంలోని బండ్ల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ పాఠశాలలో అందిస్తోన్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అవుతుందో లేదో పర్యవేక్షించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఎస్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. భోజన శాల ను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా గుడ్ల నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరి చూసుకోవాలన్నారు పాఠశాల పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు బోధన చేశారు. గణితం పై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభ విధానాల ద్వారా కలెక్టర్ బోధించారు. అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాల పై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. ముఖ్యంగా గణితం వంటి విషయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, బోర్డు మీద ఉదాహరణలతో బోధించాలని విద్యార్థులతో ప్రత్యక్షంగా కలెక్టర్ మాట్లాడి, పాఠ్యాంశాలను చదివించి, అందులోని ప్రశ్నలు అడుగుతూ, వారి బోధన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ మేరకు చదువుపై ఆసక్తి పెంచుకునేలా ప్రోత్సహించారు. అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, రాబోయే పరీక్షలపై ఇప్పటివరకు చదివిన పాఠాలను మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలని, కంటినిండా నిద్ర పోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు ఎస్ ఓ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న సర్పంచ్ సాంబయ్య యాదవ్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:** గణపురం మండలం రవినగర్ గ్రామంలో తూర్పటి భాగ్యలక్ష్మి మధునయ్య గృహప్రవేశ కార్యక్రమం తూర్పటి విజయలక్ష్మి రాజశేఖర్ దంపతుల కుమార్తె కర్ణవేదన క శృతి ,ప్రశాంత్ దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పరశు రామ్ పల్లి గ్రామ సర్పంచ్ ఉడుత సాంబయ్య హాజరై శనివారం చిన్నారులను ఆశీర్వదిశీచారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు పేరాల దేవేందర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పేరాల భాస్కర్ రావు ఊళ్ళేంగుల తిరుపతి పేరాల రాజేశ్వర్ రావు గంగరావేణి అరవింద్ ఊళ్లేంగుల రాజు అంకిల్లా తిరుపతి రెడ్డి గుంటుక శ్రీశైలం మంత్రి భాస్కర్ ఒడ్డలగట్టయ్య లు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాల్లోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

## -సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ -ఘనంగా అక్షరాభ్యాసం శ్రీమంతం కార్యక్రమం



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04 :** అంగన్ వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్ వాడి 3వ కేంద్రంలో బాలింతలకు శ్రీమంతం. అక్షరాభ్యాసం. పిల్లలకు దుస్తువులను అంగన్వాడీ టీచర్ పిల్లల ఇందిర తో కలిసి సర్పంచ్ రాధిక శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రంలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు. గర్భిణీలు. బాలింతలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత. ఆశా వర్కర్లు లు విజయ. మౌనిక. తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోరకు ప్రజా బాట




**వర్ధన్నపేట, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:** వర్థన్నపేట పట్టణ కేంద్రంలోని మూడవ వార్డులో విద్యుత్ ఏఈ తరుణ్ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యవస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి, వెంటనే సమస్యలు పరిష్కరిస్తారు. 200 యూనిట్ల కంటే ఎక్కువ వస్తే ప్రతి నెల నెల విద్యుత్ బిల్లును క్రమం తప్పకుండా చెల్లించాలి అని అన్నారు . ఈ సందర్భంగా ఏఈ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు మాట్లాడుతూ, వార్డులో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, లో-వోల్టేజీ సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరారు.

# భాష బోయిన ఆషాలు ను ఆసుపత్రిలో పరామర్శించిన

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తికి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాషబోయిన సుధాకర్ తండ్రి భాషబోయిన ఆశాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ శ్రీ బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగామాజీ ఎమ్మెల్యే ఆరూరి జన్మదిన వేడుకలు

**వర్ధన్నపేట ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని భద్రకాళి ఆలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, వర్దన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీర రాఘవరావు, చిలువేరు రమ--రాజశేఖర్, బానోత్ జ్యోతి--నవీన్, తుమ్మల అరుణ--శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు తుమ్మల యాకయ్య, అంగోతు బిక్షపతి, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, భూక్యా రామన్న, ఆత్మకూరి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# చింపాంజీగా మారిన మనిషి.. కోతులు పరుగులు

**పర్వతగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండలంలోని రావూరు గ్రామని చెందిన రైతు పెద్దపెల్లి



ఎంకటి తన మొక్కజొన్న పంటను కోతుల బెడద నుండి కాపాడుకోవడానికి వినూత్న ప్రయత్నం చేసి విజయం సాధించారు. ఈ ప్రాంతంలో కోతుల సమస్య తీవ్రంగా ఉండటంతో, పంటలు తరచుగా నాశనం అవుతున్నాయి. కోతులు గుంపులుగా వచ్చి మొక్కజొన్న పంటను తినేయడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎంకటి ఒక కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.2000 ఖర్చుతో చింపాంజీ వేషధారణ (డ్రెస్)ను తెప్పించి, గూగులోత్ తండాకు చెందిన మూడు భద్రు అనే వ్యక్తికి వేయించారు. అనంతరం అతన్ని కోతులు సంచరిస్తున్న పొలాల వైపు పంపించారు. చింపాంజీ వేషంలో ఉన్న వ్యక్తిని చూసిన కోతులు భయపడి వెంటనే అక్కడి నుంచి పరుగులు తీశాయి. ఈ విధానం వల్ల కొంతకాలం పాటు కోతుల బెడద తగ్గిందని రైతు తెలిపారు.రైతు ఎంకటి చేపట్టిన ఈ వినూత్న చర్య స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తక్కువ ఖర్చుతో సృజనాత్మకంగా ఆలోచిస్తే వ్యవసాయ సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. వ్యవసాయ రంగంలో ఇలాంటి సృజనాత్మక ప్రయత్నాలు ఇతర రైతులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# "తిమ్మాపురం యూపీఎస్ స్కూల్"లో.. అలరించిన స్వయం పరిపాలన వేడుకలు

**సంగెం,ఏప్రిల్04(ప్రజాజ్యోతి):**మండలంలోని తిమ్మాపురం గ్రామ



ఉన్నత ప్రాథమిక పాఠశాల(ఖూూ)లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పరిపాలన పై స్థానిక ప్రధానోపాధ్యాయురాలు విజయ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి,పాఠశాల నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.గ్రామ స్వరాజ్యం అంటే ఏమిటి,పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ

**మంగపేట, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**

రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బహుజన సాహితీ అకాడమీ అవార్డుకు గ్రహీత సునీత ను సన్మానించిన

## అంబేద్కర్ యువజన సంఘము

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04:**

గణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్న శనిగరపు సునీత టీచర్ కి బహుజన సాహితి అకాడమీ అవార్డు కు ఎన్నికైనందున అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది . అవార్డును ఈ నెల 19 హైదరాబాద్ బిగ్ లింగంపల్లి లో అందుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లిరమేష్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు వార్డ్ మెంబర్ తిక్క సంపత్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్య జాతీయ మైనార్టీ సెల్ నాయకులు ఎండి సైదుల్



మండల నాయకులు తిక్క రాధాకృష్ణ చిలువేరు దయాకర్ మూల రఘు ఉపాధ్యాయులు విజయలక్ష్మి త్రివేణి స్వరూప శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై వేధింపులు

# నిందితుడిపై పోక్సో కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు

**చిట్యాల( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 04:**

ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ, సోషల్ మీడియాలో పోస్టులు పెడతానని బెదిరింపులకు పాల్పడుతున్న నిందితుడిని చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై పోక్సో (ఖూజూూ) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్.ఐ. పోచంపల్లి సతీష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని దూతుపల్లి గ్రామానికి చెందిన బాణాల రాకేష్ అనే యువకుడు, ఒక మైనర్ బాలికను కొంతకాలంగా వెంటాడుతూ వేధిస్తున్నాడు. తనను ప్రేమించాలని, లేదంటే ఆమెకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పెట్టి పరువు తీస్తానని సదరు బాలికను భయభ్రాంతులకు గురి చేస్తున్న క్రమంలో బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా బాలిక మైనర్ కావడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్ట్ చేశారు. 14 రోజుల రిమాండ్అరెస్ట్ చేసిన నిందితుడిని భూపాలపల్లి సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచిన అనంతరం నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ మేరకు నిందితుడిని పోలీసులు జైలుకు తరలించారు. **ఎస్.ఐ. హెచ్చరిక:**మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా చట్టం దృష్ట్యా కఠిన శిక్షలు ఉంటాయని ఎస్.ఐ. హెచ్చరించారు సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఇటువంటి ఘటనలు ఎదురైతే వెనుకాడకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఒక్కసారి ఎమ్మెల్యే అయితే జీవితాంతం పెన్షన్ ఇస్తున్నారు

**- 30 సంవత్సరాలు సేవ చేసినా పెన్షన్‌పై అనిశ్చితి ఎందుకు**

**-టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షులు ఎం.డి. దిల్షాద్**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04 :**

ఒక్కసారి ఎమ్మెల్యే అయితే జీవితాంతం పెన్షన్ ఇస్తున్నారని 30 సంవత్సరాలు సేవ చేసినా పెన్షన్‌పై అనిశ్చితి ఎందుకని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షులు ఎం.డి. దిల్షాద్ అన్నారు.శనివారం గణపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.ఉద్యోగుల భవిష్యత్తు భద్రత కోసం గతంలో చట్టాలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు వారి వృద్ధాప్య భద్రతపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోవడం సీపీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.సీపీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు ఎన్నిసార్లు ఎన్నికైనా వారికి పెన్షన్లు ఉంటాయని, కానీ



ఉద్యోగులకు కనీస భద్రత కూడా లేకపోవడం సరైనదా అని ప్రశ్నించారు సీపీఎస్ ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు ప్రభుత్వం తగిన సహాయం అందించడం లేదని, సభ్యత్వం తీసుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మూడు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె. సరిత, సీహెచ్ రాంబాబు, చంద్రమౌళి, దూలం కుమారస్వామి, గౌడ్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# జెతురంతండాలోట్రాన్స్ఫార్మర్మరమ్మతులు

**రాయపర్తి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:**

ప్రజా బాట ప్రగతి ప్రణాళికలో భాగంగా జేతురం తండా లో శనివారం ౦౦ 52 ట్రాన్స్ఫార్మర్ మరమతులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జైతురం తండా సర్పంచ్ గూగులత్ స్వప్న విజయ్ ఏ. ఈ. కుంట శ్రీధర్ ఎస్ ఎల్ ఐ రవీందర్ ఎల్ ఎం వెంకన్న రాజశేఖర్ నామ రవీ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు . సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ




భద్రత గురించి తెలియజేయడం జరిగింది. ఐరన్ తీగల బట్టలు వేయడం చేయకూడదని సూచించారు.

# మాజీ వార్డు సభ్యురాలు మేడి హైమ మృతి

## కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ 9వ వార్డు మాజీ సభ్యురాలు మేడి హైమ (45) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఆమె మృతి పట్ల స్థానిక రాజకీయ నాయకులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ శనివారం ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె భర్త సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కదారి సాయిలు, మండల నాయకులు ఎర్ర మల్లారెడ్డి, కడుదూరి సంపత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి, అన్న రమేష్, మండల యూత్



ఉపాధ్యక్షులు మరాఠి రాజు, 8వ వార్డు సభ్యురాలు అమ్మ రాశి మహేందర్, 9వ వార్డు సభ్యులు సౌరపు వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్లు ముస్కు ఐలయ్య, మల్లాడి వీరారెడ్డి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ మురహరి రంజిత్, మరాఠి రవి, మంగళగిరి సదయ్య, సిద్ధన రమేష్, కాట్ల రాములు, మేడి సతీష్, నాంపల్లి రాజు, అమ్మ రవి, మేడి రమేష్, మరాఠి సంపత్, అర్ర మహేందర్, సముద్రాల యాకయ్య, అమ్మ వినోద్, సౌరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలపాక పోషమ్మ మృతి పట్ల పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి సంతాపం

**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత అత్తమ్మ చిలపాక మొగిలి తల్లి పోషమ్మ ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబాన్ని మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పోషమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అందె వెంకట్రాములు, ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, వార్డు మెంబర్ నవీండ్ల అనిల్, సీనియర్



నాయకులు ఉడుగుల సాంబయ్య, వట్టే మధుకర్, ఎండీ షరీఫ్, ఎండీ యాకూబ్, కాసాని కుమార్, చిలపాక బాబు, యాకయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఘటనపై నన్నపునేని నరేందర్ ఆగ్రహం

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండన

**వరంగల్ సిటీ, ఏప్రిల్04(ప్రజాజ్యోతి):** గజ్వేల్లో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి కింద పరిగణించబడుతుందని, అలాంటి కార్యాలయంపై దాడి చేయడం ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసం చేసినట్లేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరమని, ఖండనీయమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి



దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి కార్యాలయంపైనే దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజల భద్రతపై సందేహాలు తలెత్తుతున్నాయని ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని నన్నపునేని నరేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు అలసత్వం ప్రదర్శించడం గర్హనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ హనుమకొండలోని టీజీ ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, టీజీఆర్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, తదితరులు ఉన్నారు.



# వేసవిలో చెరువుల వద్ద ఈతకు వెళ్లొద్దు

## సిఐ అబ్బయ్య హెచ్చరిక

## తరిగొప్పులలో చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన




**తరిగొప్పుల ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి :** వరంగల్ పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఈరోజు తరిగొప్పుల మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని జంగాల కాలనీ వద్ద ఉన్న పెద్ద చెరువు మరియు గొల్ల కుంట చెరువు ప్రాంతాల్లో వేసవి కాలంలో పిల్లలు ఈత కోసం చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ, చిన్నారులు ఈత నేర్చుకోవాలనే ఉత్సాహంతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఒంటరిగా చెరువుల వద్దకు వెళ్లకుండా చూడాలని సూచించారు. వేసవి కాలంలో జరిగే ప్రమాదాలను నివారించేందుకు చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్తులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సీఐ, తరిగొప్పుల ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## త్వరలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం-కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):** డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరైన నేపథ్యంలో త్వరలోనే రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి చొరవతో డివిజన్‌కు నిధులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. శనివారం డివిజన్ లోని ఉర్సు సుభాష్ నగర్‌లో ప్రజల విజ్ఞాపన మేరకు కార్పొరేటర్ మరుపల్ల రవి పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని గుర్తించి, వాటిని పునర్నిర్మాణం చేయిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్‌లో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల్లో డ్రైనేజీలు, పైప్‌లైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే పనులు కార్యరూపం దాల్చనున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తి కావడంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కార్పొరేటర్ సూచించారు. ఈ పర్యటనలో నాయకులు వనం కుమార్, ఆవునూరి రామ్మూర్తి, మరుపల్ల గౌతమ్, రాంపెల్లి రాజమల్లు, బైరి ఈశ్వరయ్య, ఆవునూరి ఐలేశం, చిప్ప నాగేశ్వర్, ఎక్కల దేవి రాము, ద్రౌపతి సురేష్, చిప్ప సుమన్, రాంపల్లి పండు, గుడిమల్ల రాకేష్, బైరి నరేష్, బైరి వీరేశం, ఎండి మోహిన్, రంగు అఖిల్, నాగపురి శోభ, గుల్లపెల్లి కర్ణ, పుట్టబత్తుల స్రవంతి, చిప్ప సామ్రాజ్యం, రంగు విజయ, రాంపల్లి శారద తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో తూకాలు, కొలతలపై కఠిన చర్యలు

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 04:(ప్రజాజ్యోతి):** వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా వరంగల్ జిల్లాలో తూకాలు, కొలతలపై అధికారులు కఠినంగా వ్యవహరించారు. జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ ఆధ్వర్యంలో శనివారం పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలను ప్రత్యేకంగా పరిశీలించారు. గ్యాస్ సిలిండర్లను తిరిగి తూకం వేసి చెక్ చేయగా, తూకంలో ఎలాంటి తేడాలు లేకపోవడం గమనార్హం. అయితే తూకం యంత్రాలను అధికారికంగా సరిచూసి ముద్ర వేయించుకోకుండా వినియోగంలో ఉంచిన రెండు సందర్భాల్లో కేసులు నమోదు చేశారు. అదేవిధంగా కిరాణా దుకాణాల్లో విక్రయిస్తున్న నూనె ప్యాకెట్ల తూకాలను కూడా పరిశీలించగా అవి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు తేలింది. అయినప్పటికీ తూకాలు, కొలతల నిబంధనలను పట్టించుకోని వ్యాపారులపై మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ మాట్లాడుతూ వినియోగదారులను మోసం చేసే ఎవరినైనా, నిబంధనలు పాటించని వ్యాపారులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. వినియోగదారులు కూడా జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు చేసే వస్తువుల తూకంలో ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మీ హక్కులు మీ చేతుల్లోనే ఉన్నాయి అని ఆయన పేర్కొన్నారు.

# పేద కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎనగందుల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో '50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి వార్డ్ నెంబర్ లు కుంట రాంబాబు, గారే యాకయ్య, గారే విష్ణు పార్టీ ముఖ్య నాయకులు ఎనగందుల యాదగిరి, ఐత కుమార్, గుడ్ల గురునాథం, బల్లెం యాదగిరి, ఐత సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు..రాష్ట్రంలో అవినీతి పెరిగింది

## -కాంగ్రెస్ పాలనపై ఈటెల రాజేందర్ ఫైర్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓసిటీలో ఉన్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన "ఆరు గ్యారెంటీలు" అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తూ మాటలకే పరిమితమైన పాలన కొనసాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అవినీతి పెరిగి సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను పక్కనపెట్టి ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం పనిచేస్తోందని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో విస్తృతంగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. అభివృద్ధి పనుల పేరుతో నిధుల దుర్వినియోగం జరుగుతోందని, స్థానిక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం, అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు తక్కెల్లపల్లి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, బొడిగె శోభ, ఎడ్ల అశోక్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, డాక్టర్ కాళి ప్రసాద్, రత్నం సతీష్ షా, జలగం రంజిత్, మల్లాడి తిరుపతిరెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, కర్నె రవీందర్, కందిమల్ల మహేష్, బోరిగం నాగరాజ్, కర్నె వాసు, ఆకుతోట రాజు, తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి సాంస్కృతిక విభాగం జోన్ ఇన్‌చార్జ్‌గా కొల్లూరి యోగానంద్

## యోగానంద్ సేవకు గుర్తింపుగా కీలక బాధ్యతలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** సమాజ సేవలో తనదైన ముద్ర వేసుకున్న సీనియర్ బిజెపి నాయకుడు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటకు చెందిన కొల్లూరి యోగానంద్‌కు పార్టీ పెద్దలు విశ్వాసం ఉంచుతూ కీలక బాధ్యతలు అప్పగించారు. భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల జోన్ ఇన్‌చార్జ్‌గా ఆయనను నియమించడం పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సాంస్కృతిక విభాగం కన్వీనర్ నాగపురి రాజమౌళి గౌడ్ శనివారం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఉమ్మడి జిల్లాలుగా పరిగణించి నాలుగు జోన్లుగా విభజించిన పార్టీ, ప్రతి జోన్‌కు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ ఆరుగురు నాయకులను ఎంపిక చేసింది. ఈ క్రమంలో వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు యోగానంద్‌ను జోన్ ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘ కాలంగా పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల మధ్య చైతన్యం కలిగించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న యోగానంద్‌కు ఈ పదవి రావడం ఆయన కృషికి నిదర్శనంగా నిలిచింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సాంస్కృతిక విభాగం కీలక పాత్ర పోషిస్తుందని నాగపురి రాజమౌళి గౌడ్ పేర్కొన్నారు.



ఈ సందర్భంగా భావోద్వేగంతో స్పందించిన కొల్లూరి యోగానంద్, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, జాతీయ నాయకుడు చంద్రశేఖర్ జీ, అలాగే నాగపురి రాజమౌళి గౌడ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా లక్ష్యం, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాను అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక నాయకులు కూడా యోగానంద్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో సాంస్కృతిక విభాగం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ భాషా దినోత్సవం వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న

## -మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ -అదనపు కలెక్టర్ వై వి గణేష్

**నర్సంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా.నర్సంపేట పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించినభాషాదినోత్సవవేడుకల్లప్రధానోపాధ్యాయుల,సభాధ్యక్షులు సారయ్య గారి పిలుపుమేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్,డిప్యూటీ కలెక్టర్ వై వి గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.మన సంస్కృతి,సంప్రదాయాలకు అస్తిత్వానికి మాతృభాష పునాది అని,దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.విద్యార్థులు యువత మాతృభాషలో పట్టు సాధించడం ద్వారానే సృజనాత్మకత మెరుగుపడుతుందని.ఇంగ్లీష్ భాష ఉపాధి కోసం నేర్చుకోవచ్చు,కానీ తెలుగు భాష మన జీవితం,సంస్కృతి కోసం నేర్చుకోవాలని,తెలుగు భాషాభివృద్ధికి



ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు..దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుపుతూ..తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్పర్సన్,అదనపు కలెక్టర్ గార్ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు,డిగ్రీ కాలేజ్ ప్రధాన ఉపాధ్యాయులు,బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరం

**-ఆరోగ్యమే మహాభాగ్యం: సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి**

**-నేటి నుండి ఇతర గ్రామాల్లోనూ నిర్వహణ: మెడికల్ ఆఫీసర్ సరోజ**



**చెన్నారావుపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రమైన చెన్నారావుపేటలో శనివారం ఉచిత చెస్ట్ ఎక్స్-రే శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఆరోగ్యమే మనిషికి అసలైన సంపద అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజల ముంగిటకే తీసుకురావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సరోజ మాట్లాడుతూ.. ఈ చెస్ట్ ఎక్స్-రే కార్యక్రమం కేవలం చెన్నారావుపేటకే పరిమితం కాదని సోమవారం నుండి మండలంలోని గురిజాల సూరిపెల్లి పాపయ్యపేట అమీనాబాద్ గ్రామాల్లో కూడా ఈ శిబిరాలను నిర్వహిస్తామని ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ భద్రయ్య, సూపర్‌వైజర్ రమేల్, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ జున్నూతుల రామ్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్**



**నర్సంపేట మార్చి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట పట్టణంలోని వివిధ ఆసుపత్రి ల స్కానింగ్ సెంటర్లలో వైద్య ఆరోగ్యశాఖ వారు తనిఖీలు చేపట్టారు వివిధ స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అనుమతితో జననీ నర్సింగ్ హోమ్, కరుణ శ్రీ హాస్పిటల్, వేదా స్కానింగ్ సెంటర్లలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. భృణహత్యలు  చేస్తున్నట్లు వివిధ పత్రికలలో ప్రచారాన్ని గుర్తు చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి బృణ హత్యలు చేసినట్లయితే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అంగీకరించి పరీక్షలు చేసిన వైద్యులను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు  ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఐ ప్రకాష్ డాక్టర్ విజయకుమార్ విజయలక్ష్మి, లీల,వసంత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన
# సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చిట్యాల,( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 04,**
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి బాధ్యతగా ఉండాలని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు నేటి సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ భద్రతపై పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్.ఐ. పోచంపల్లి సతీష్, ఎస్.ఐ-2 హేమలత పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. **సోషల్ మీడియాపై నిఘా:** విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి, విలువైన సమయాన్ని చదువుపై కేంద్రీకరించాలని ఎస్.ఐ. సూచించారు. **అపరిచితులతో జాగ్రత్త:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం ప్రమాదకరమని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని హెచ్చరించారు. షీ టీమ్స్ డయల్ 100: ఎవరైనా వేధింపులకు గురిచేసినా లేదా ఇబ్బంది పెట్టినా భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ ( షీ టీమ్స్) కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. **లక్ష్యం వైపు అడుగులు:** బాల్యం నుంచే చట్టాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

# సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి




**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**
హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయుటకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బిఎల్ఓ లను ఎంపిక చేసి నివేదికలను ఈ ఆర్ వో లకు సమర్పించాలని సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 58 శాతం మ్యాపింగ్ పూర్తయిందని పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాత్రమే కొంత పెండెన్సీ ఉన్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో నిర్వహించిన డెమోగ్రాఫికల్ సిగ్నల్ ఎంట్రీ లో 290 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎలక్షన్ డీటీ రంజిత్ పాల్గొన్నారు.




# నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న గ్యాస్ సిలిండర్ల పై అధికారులు మెరుపు దాడులు

**15 మందిపై ఈసీ యాక్ట్ కింద కేసు నమోదు**

**గృహ వినియోగ సిలిండర్లను వ్యాపారాలకు వాడటం చట్టరీత్యా నేరం**



**కొడకండ్ల, ఏప్రిల్ 04 ( ప్రజాజ్యోతి) :**
మండల కేంద్రంలోని పలు వ్యాపార సంస్థల్లో నిబంధనల కు విరుద్ధంగా వాడుతున్న గ్యాస్ సిలిండర్లపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి లక్ష్మణ్ నాయక్, కొడకండ్ల ఎస్సై చింతరాజు గౌడ్ సంయుక్తంగా శనివారం మండల కేంద్రంలోని హోటళ్లు, చికెన్ సెంటర్లు, బేకరీలలో తనిఖీలు చేపట్టారు. వ్యాపార అవసరాల కోసం కమర్షియల్ సిలిండర్లకు బదులుగా, గృహ అవసరాలకు కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా మొత్తం 20 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని నిబంధనలు ఉల్లంఘించిన 15 మంది వ్యాపార యజమానులపై పోలీస్ స్టేషన్‌లో ఈసీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి, ఎస్సై మాట్లాడుతూ గృహ వినియోగ సిలిండర్లను వ్యాపారాలకు వాడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. సబ్సిడీ సిలిండర్లను దుర్వినియోగం చేసే వారిపై, బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, తనిఖీలు ఇలాగే కొనసాగుతాయని హెచ్చరించారు.

# విద్యుత్ జాగ్రత్తలు ప్రాణప్రదం!

**-డీఈ దానయ్య**

**-కుంటపల్లి జంగల కాలనీలో విద్యుత్ శాఖ 'ప్రజా బాట'**

**-క్షేత్రస్థాయి సిబ్బంది భద్రతా నియమాలు పాటించాలి**




**సంగెం,ఏప్రిల్04(ప్రజాజ్యోతి):**
విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల వద్ద తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వరంగల్ రూరల్ విద్యుత్ శాఖ డీఈ దానయ్య పేర్కొన్నారు.శనివారం సంగెం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామం జంగలకాలనీలో టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాబాట'కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో నేరుగా మాట్లాడి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతి ఇంటికి కచ్చితంగా ఎర్తింగ్ చేయించుకోవాలని,వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ తీగలపై బట్టలు ఆరవేయడానికి ఇనుప వైర్లను వాడవద్దని హెచ్చరించారు.సంస్థ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.**సిబ్బందికి భద్రతా సూచనలు:**ఫీల్డ్ లెవల్‌లో పనిచేసే విద్యుత్ సిబ్బంది భద్రత పై ఆయన ప్రత్యేక సూచనలు చేశారు.లైన్ పనులు చేసే సమయంలో కచ్చితంగా 'ఎర్త్ డిశ్చార్జ్ రాడ్'వాడాలని,ఏమరపాటుగా ఉండి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగెం ఏఈ నమ్రత,సెక్షన్ సబ్ ఇంజనీర్ రాజేష్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,అసిస్టెంట్ లైన్ మాన్ రాజ్ కుమార్,శ్రీను,అన్మాన్ సుదన్,గ్రామ సర్పంచ్ సువర్ణ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అభద్రతా భావానికి నిదర్శనం

**ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకురాలు కొమరం ధనలక్ష్మి**

**ఏటూర్ నాగారం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** :మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ములుగు జిల్లా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి మండిపడ్డారు.



శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మానవత్వం లేని రాజకీయం మేడారం జాతరలో పనుల లోపం కారణంగా ఒక పసివాడి కాలు విరిగి అంగవైకల్యం ఏర్పడితే, పుట్టెడు దుఃఖంలో ఉన్న పూజారి సిద్ధబోయిన రమేష్ కుటుంబాన్ని లక్ష్మణ్ బాబు గారు పరామర్శించారని ఆమె తెలిపారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తే, దానిని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల మనిషి లక్ష్మణ్ బాబు జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందిస్తూ లక్ష్మణ్ బాబు ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్ లక్ష్మణ్ బాబు సుడిగాలి పర్యటనలు, ప్రజల్లో ఆయనకు పెరుగుతున్న ఆదరణ చూసి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోతుందనే భయం ఆ పార్టీ నాయకుల్లో మొదలైందని ధనలక్ష్మి ఎద్దేవా చేశారు.అభివృద్ధి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, కేవలం విమర్శల కోసమే విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి సీ. సుదర్శన్ రెడ్డి-వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి సీ. సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో దృశ్య మాధ్యమ సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ఝా ఈ దృశ్య మాధ్యమ సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ద్వారా పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లను ఖచ్చితంగా నియమించుకోవాలని అదేశించారు. బీఎల్ఏలకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. అలాగే సూపర్వైజర్ లకు కూడా వారి పరిధిలో స్థానికంగా తెలిసి ఉండాలని, ఈ ఎస్ఐఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, బీఎల్ఓలకు ఏ సందేహం ఉన్నా కూడా నివృత్తి చేయాలని సూచించారు. బీఎల్ఓలు స్థానిక నివాసి అయి ఉండాలన్నారు. ఆ ఏరియా పట్ల పూర్తి అవగాహనతో ఉండాలని, అప్పుడే సులభంగా ఓటర్ల ఇళ్లను గుర్తించి, సమాచారాన్ని సేకరించవచ్చన్నారు. డేటా సురక్షతపై ప్రత్యేక దృష్టి సారించాలని, బీఎల్ఓలు యాప్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, యాప్ ఉపయోగం గురించి తెలిసి ఉండాలని, పాస్‌వర్డ్స్ ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రోజు పురోగతి నివేదికను తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ప్రధానంగా ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఏఈఆర్ఓ, ఈఆర్ఓ స్థాయిలో ఐటీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేస్తూ అవసరమైన సమాచారాన్ని, ఎస్.ఐ.ఆర్ మెటీరియల్ అందించి, అందులోని అంశాలను వారికి తెలియజేయాలని సూచించారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు, మ్యాపింగ్, ఫామ్ 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో ఘనపూర్ స్టేషన్ ఆర్డీఓ వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**
పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని బండ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తోన్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అవుతుందో లేదో పర్యవేక్షించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఓప్రధానంగా గుడ్ల నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు బోధన చేశారు. గణితంపై నిశితంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభ విధానాల ద్వారా కలెక్టర్ బోధించారు. విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. ముఖ్యంగా గణితం వంటి విషయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, బోర్డు మీద ఉదాహరణలతో బోధించాలన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా కలెక్టర్ మాట్లాడి, పాఠ్యాంశాలను చదివించి, అందులోని ప్రశ్నలు అడుగుతూ, వారి బోధన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ మేరకు చదువుపై ఆసక్తి పెంచుకునేలా ప్రోత్సహించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, రాబోయే పరీక్షలపై ఇప్పటివరకు చదివిన పాఠాలను మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలని, కంటినిండా నిద్ర పోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో ఎస్ఓ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్

**వాజేడు, ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా పలు గ్రామపంచాయతీ సర్పంచ్ ల సమక్షంలో వైద్యాధికారి తరుణ్ ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ నివారణ కొరకు 11 మంది బాలికలకు హెచ్ పి వి(హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా ఇంజక్షన్ లను ఉచితంగా శనివారం వేశారు. అనంతరం డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ మీ బిడ్డ భవిష్యత్ కు రక్షణ కవచం లాంటి హెచ్ పి వి టీకాను తీసుకుందాం... గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దామని, ఈ టీకా చాలా ముఖ్యమైనదని, గర్భాశయ క్యాన్సర్ రెండవ అతిపెద్ద సాధారణ క్యాన్సర్ లో ఒకటని, దీనివలన దేశంలో 42 వేల మంది చనిపోయారని, హెచ్ పి వి వ్యాక్సిన్ బాలికలలో గర్భాశయ క్యాన్సర్లు రాకుండా నివారించగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరూరు పంచాయతీ సర్పంచ్ గొడ్డె సరోజిని, కృష్ణాపురం సర్పంచ్ పూజెం విజయబాబు, టేకులగూడెం



సర్పంచ్ చిడెం బాలకృష్ణ, చంద్రుపట్ల సర్పంచ్ అనుముల సంధ్యారాణి, వైద్య సిబ్బంది హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, ఏఎన్ఎం లు శకుంతల, శ్రీదేవి, సుమలత, శారదా, రాజ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

**వెంకటాపురం,ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి) :** ఏసుక్రీస్తు లోక రక్షకుడని ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని క్రైస్తవ సోదరులు అన్నారు.శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పురస్కరించుకొని జీసస్ సర్వెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని వెంకటాపురం ఎస్సై తిరుపతిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీని గ్రోమోర్ కంపెనీ నుండి ప్రధాన రహదారిపై మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్,అధ్యక్షులు ముద్రశీ దేవిడ్ మాట్లాడుతూ..మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని అందర్నీ సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సూచించారని తెలిపారు.ఏసుప్రభు




మానవాళికై చేసిన త్యాగాలను కొనియాడారు.ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే దానియల్,కోశాధికారి సి హెచ్ కొర్నెల్,మండల ఫెలోషిప్ సేవకులు,క్రైస్తవ సహోదరి,సహోదరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువుకొమ్ము తండ గ్రామ సర్పంచ్ స్పందించరూ

**మిషన్ భగీరథ పైపులకు లీకేజీ పట్టించుకోని సర్పంచ్**



**చెన్నారావుపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండలో మిషన్ భగీరథ నీరు వృథా అవుతోంది. గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ ఇంటి ముందు ప్రధాన పైపులైన్ లీకేజీ కావడంతో గత కొన్ని రోజులుగా నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోందనీ ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు గ్రామ సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందనీ సమస్యను దృష్టికి తీసుకెళ్లాం, కానీ ఇప్పటివరకు ఎవరూ వచ్చి కనీసం పరిశీలించలేదు అని బాధితుడు దేవేందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు తాగునీటి కోసం జనం ఇబ్బంది పడుతుంటే, మరోవైపు ఇలా పైపులు లీకై నీరు వృథా కావడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిలిచిన నీటితో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారి దోమలు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పైపులైన్ మరమ్మతులు చేపట్టాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు...



# అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ సీజ్

**దామెర/పసరగొండ, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మొరం తరలింపు ఘటన వెలుగులోకి వచ్చింది. శనివారం పసరగొండ గ్రామ శివారు ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా టిప్పర్ వాహనంలో మొరం తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి వాహన యజమాని శివరాత్రి నరేష్, డ్రైవర్ దైత ప్రేమ్ కుమార్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా ఇసుక, మొరం తరలింపుపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# మంత్రి సీతక్క సేవలు ఘన నియమం

**గ్రామ సభలు విజయవంతం**

**పేరుకొని పోయిన సమస్యలకుపరిష్కార మార్గం చూపించిన మంత్రి సీతక్క**

**ఏటూర్ నాగారం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా ప్రజా సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి చేర్చాలి అనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలనే – ప్రగతి పాలన అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామసభలను ఏర్పాటు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదములు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు గ్రామ సభల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి ప్రజల సమస్యలను అధికారులకు సర్పంచులకు తెలియజేసి సమస్యలను పరిష్కారం చేసే విధంగా అందరూ సహకరించాలని అన్నారు.గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిని, అన్నారు .స్థానిక ఎన్నికల అనంతరం రెండున్నర సంవత్సరాలలో సర్పంచులు లేక అభివృద్ధి కొట్టబడిందని అదేవిధంగా సీతక్క చొరవతో కేంద్రం నుండి 15 ఫైనాన్స్ నిధులను విడుదల చేయించినందుకు బ్రాహ్మణ అభివృద్ధి త్వరగా జరుగుతుందని తెలియజేసినారు అదేవిధంగా ములుగు నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయలను మంజూరు చేసి అభివృద్ధి పదంలో గ్రామాలను నడిపిస్తుందని గ్రామాలలో రోడ్లు గాని సైడ్ డ్రైన్ గాని మంచినీటి సమస్య కరెంటు సమస్య లేకుండా మౌలిక సదుపాయాలు గ్రామాలకు కల్పించాలని అన్నారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**మంగపేట ఎస్ఐ టి.వి.ఆర్.సూరి.**

**మంగపేట ఏప్రిల్ 04 ప్రజాజ్యోతి:**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడుచుకోవాలని మంగపేట ఎస్ఐ టి.వి.ఆర్.సూరి అన్నారు. హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని తొండ్యాల లక్ష్మీపూర్ గ్రామ యువకులకు మంగపేట ఎస్ఐ టి.వి.ఆర్.సూరి చేతుల మీదుగా మంగపేట పోలీస్ స్టేషన్లో శనివారం వాలీబాల్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై టి.వి.ఆర్.సూరి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని అన్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను సమాజం నుంచి తరిమికొట్టడంలో ముందు ఉంటూ మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, హోప్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖాలీద్, జనరల్ సెక్రటరీ సయ్యద్ ఫయాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుంకోజు ప్రశాంత్, సాయి గణేష్, బాలు, ములుగు జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ముకుకుట్ల నరేందర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# భార్య కాపురానికి రావటం లేదని భర్త ఆత్మహత్య

**దామెర/ఒగ్లాపూర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**భార్య కాపురానికి రావటం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన పోలు రాజు అను అతనికి కొత్త వాడకు చెందిన కొత్తపెల్లి వాణి తో వివాహం కాగా ముగ్గురు పిల్లల సంతానం. అయితే గత సంవత్సరం నుండి రాజు భార్య వాణి సంసారానికి రాకపోవడంతో మనస్థాపం చెంది క్షణికావేశంలో ఈ నెల 02 గురువారం రోజున రాజు పురుగుల మందు తాగగా వరంగల్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందగా సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ గారు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ దగ్గరికి వెళ్లి మృతుడి తల్లి అయిన పోలు రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇంద్ర భవనంలా మెరిసే ఇందిరమ్మ ఇండ్లు

**వచ్చే వారం సామూహిక గృహప్రవేశాలు -- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు**

**ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** ఇండ్లు లేని నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లు ముప్పారం గ్రామంలో ఇంద్ర భవనంలా మెరిసిపోతున్నాయని గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. మండలంలోని ముప్పారం గ్రామంలో నిర్మిస్తున్న సుమారు 40 గృహాల నిర్మాణాలు దాదాపు పూర్తిదశకు చేరుకున్నాయని, వచ్చే గురువారం, శనివారాల్లో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శనివారం సర్పంచ్ రేణుక గ్రామ కార్యదర్శి సురేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కోతి సామ్రాజ్ గౌడ్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్‌లతో కలిసి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఆధునిక నమూనాలతో ఆకట్టుకునేలా నిర్మించబడుతోందని, లబ్ధిదారులు పోటీపడి కొత్త హంగులతో తమ ఇళ్లను నిర్మించుకుంటున్నారని పేర్కొన్నారు. గృహప్రవేశాలకు లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారని,



గ్రామపంచాయతీ తరపున వారికి నూతన వస్త్రాలను కానుకగా అందజేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో త్వరలోనే మరిన్ని 60 ఇళ్ల మంజూరుకు ఉత్తర్వులు వెలువడనున్నాయని, రాబోయే గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించనున్నట్లు సర్పంచ్ రేణుక తెలిపారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి-వ్యవసాయ యాంత్రికరణ దిశగా ముందుకు వెళ్లాలని పిలుపు**





**ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** రైతులు మక్కల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు వ్యవసాయ యాంత్రికరణ దిశగా ముందుకు సాగాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీపై డ్రోన్, బేలర్స్ వంటి వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతు సంక్షేమానికి రైతు భరోసా, సన్నాలకు బోనస్, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 3.50 లక్షల ఎకరాల్లో, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల్లో మక్కల సాగు జరుగుతోందని పేర్కొన్నారు. మక్కల రైతుల మద్దతు ధర సమస్యను అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ప్రభుత్వం మొదటి మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే ప్రారంభించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర, డిఏ శ్రీదేవి, తహసీల్దార్ సదానందం, ఎంపిడీవో అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తగ్గింపు స్వభావమే ఉన్నతికి దారి: రెవ. డా. సంగాల పాల్సన్ రాజ్

**కరుణాపురం క్రీస్తుజ్యోతి మందిరంలో శిష్యుల పాదాలు కడిగే కార్యక్రమం ఘనంగా**





**ధర్మసాగర్, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** తగ్గింపు స్వభావం మనిషిని ఉన్నత స్థాయికి చేర్చుతుందని, యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కరుణాపురం క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, ప్రవక్త రెవ. డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని క్రీస్తుజ్యోతి మందిరంలో 12 మంది శిష్యుల పాదాలు కడిగే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సొసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ. డాక్టర్ జయప్రకాశ్ గోపు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్సన్ రాజ్ మాట్లాడుతూ, యేసుక్రీస్తు దైవ కుమారుడైనా అపారమైన వినయంతో తన శిష్యుల పాదాలను కడిగి లోకానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. నేటి సమాజంలో ఆడంబరాలు, హెచ్చింపులు కాకుండా వినయం, కలుపుగోలుతనం, ప్రేమపూర్వక జీవనం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం నాటి ఘట్టాన్ని స్మరిస్తూ డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్ స్వయంగా 12 మంది శిష్యుల పాదాలను కడిగారు. ఈ కార్యక్రమం లక్షలాది మంది విశ్వాసుల సమక్షంలో గంభీరంగా, హృదయాలను హత్తుకునేలా సాగి, ఆహుతులను పరవశింపజేసింది.

# రైలు నుంచి పడిపోయి వ్యక్తికి తీవ్ర గాయాలు

**హసన్‌పర్తి, ఏప్రిల్-4 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం జయగిరి రైల్వే గేట్ సమీపంలో గురువారం సాయంత్రం రైలు నుంచి జారి పడిపోవడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం దనూజాయ్ సింగ్ అను వ్యక్తి రైలు ప్రయాణంలో ఉండగా అనుకోకుండా జారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతనికి కుడి కాలు, కుడి చేయి విరగడంతో పాటు తలకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం ప్రకారం గాయపడిన వ్యక్తి రెండు రోజులుగా రైల్వే పట్టాల సమీపంలోని పొలంలోనే ఉండి, అక్కడి నీళ్లు తాగుతూ తీవ్రంగా బలహీన స్థితిలో గడిపినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే హసన్‌పర్తి 108 అత్యవసర సేవల సిబ్బంది పైలట్ నాగరాజు, మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి జార్ఖండ్ రాష్ట్రానికి చెందినవాడని, నాగపూర్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్నట్లు తెలిపినట్లు సమాచారం.



# కేసీఆర్ కార్యాలయంపై దాడి అమానుషం

**-డా. బండి రజిని కుమార్**



**హసన్‌పర్తి, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** గజ్వేల్ శాసన సభ్యుడి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు డా. బండి రజిని కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి ఒక కార్యాలయానికే పరిమితం కాలేదని, యావత్ తెలంగాణపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గూండాయిజం పరిపాలనను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఇదేనా ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలన అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, గజ్వేల్ కార్యాలయంపై జరిగిన దాడి ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని తెలిపారు. ఆ వ్యతిరేకతను మళ్లించేందుకు హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అరాచక పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతమైతే సహించబోమని డా బండి రజిని కుమార్ స్పష్టం చేశారు.

# కేజీబీవీలో ఇంటర్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

**- కేజీబీవీ జవహర్ నగర్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి**

**వెంకటాపూర్ ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ఇంటర్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జవహర్ నగర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి మాట్లాడుతూ.. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ఇంటర్మీడియట్ ఇంటర్ మొదటి సంవత్సరం, 2026-27 విద్యా సంవత్సరం (ఇంగ్లీషు మీడియం - ఎంపిసి/బైపిసి/సిఈసి) ప్రవేశం కొరకు మే 3న ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. టిజిఆర్జేసి సెట్ - 2026 ప్రవేశ పరీక్షకు మార్చి 2026లో 10వ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థినుల నుండి ఆన్లైన్ ద్వారా ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు రుసుము రూ. 200/- ప్రవేశ పరీక్షలో ప్రతిభ మరియు కెజిబివి మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల ఎంపిక జరుగుతుందనితెలిపారు. ఇతరవివరాలకొరకులో పొందుపర్చిన బులెటిన్ చూడవచ్చునని తెలిపారు. వివరాలకు : 040-24734899/ 18004252428 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. జవహర్ నగర్ కేజీబీవీలో ఎంపీసీలో ఉన్న 40 సీట్లు పదవ తరగతిలో మార్కుల ఆధారంగా తీసుకోవడం జరుగుతుందని, బైపిసిలో 40 సీట్లు ప్రవేశపరీక్ష ఆధారంగా తీసుకోవడం జరుగుతుందని స్పెషల్ లక్ష్మి తెలిపారు.

# ఆరోగ్య వారోత్సవాలపై అధికారులతో సమన్వయ సమావేశం

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**హనుమకొండ, జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించి సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. పబ్లిక్ గార్డెన్ నుండి ఐడిఓసి వరకు " ఈట్ రైట్ వాక్" నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్ కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు. 7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాములతో ఐ డి ఓ సి లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ టి బి/హెచ్ఐవి హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగా డిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. 11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను డిఎంహెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఏసిపి నరసింహారావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ రఘునాథ్, డాక్టర్ మధుకర్ యాదవ్, డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మాజీ, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ యాదవ్,, డెమో వి అశోక్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, ఆయుష్ డిపిఓ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం



**హసన్పర్తి,ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):** ఎస్ఆర్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ శాస్త్రం -- కృత్రిమ మేధస్సు పాఠశాల ఆధ్వర్యంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 12 గంటల రాత్రి సృజనాత్మక శిబిరం ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 3 రాత్రి 8 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం, ఏప్రిల్ 4 ఉదయం 8 గంటలకు ముగిసింది.ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిబిరం విజయవంతం కావడానికి వందకు పైగా అధ్యాపకులు నిరంతరం మార్గదర్శకత్వం అందించారు.ద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కరణ నైపుణ్యాలు, జట్టు భావనతో పాటు ప్రోగ్రామింగ్ సామర్థ్యాలను పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. వివిధ అంశాలపై విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులు రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమం పాఠశాల డీన్ ప్రొఫెసర్ డాక్టర్ శేషికళ మార్తా, విభాగాధిపతి డాక్టర్ సందీప్, సహాయ విభాగాధిపతి డాక్టర్ సురేష్ కుమార్ మండల నాయకత్వంలో జరిగింది. అధ్యాపక సమన్వయకర్తలుగా డాక్టర్ శ్రీదేవి చిట్టి, శ్రీ విజయ్ కుమార్ బి సేవలందించారు.ఈ సందర్భంగా డీన్ శేషికళ మార్తా మాట్లాడుతూ, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి శిబిరాలు ప్రాయోగిక అభ్యాసానికి దోహదపడతాయని, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తు సాంకేతిక రంగానికి సిద్ధం చేస్తాయని తెలిపారు. విభాగాధిపతి సందీప్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉత్సాహం గర్వకారణమని, వాస్తవ జీవిత సమస్యలకు పరిష్కారాల దిశగా వారు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.రాత్రంతా విద్యార్థులు కోడింగ్, చర్చలు, ఆలోచనలతో కళకళలాడగా, విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయింది.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం సృజనాత్మకత ఆధారిత విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది.

# ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

## విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుంది

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి):** శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేటలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,ఈ పాఠశాల ద్వారా స్థానిక విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా,సమయానికి పూర్తి చేసి 18 నెలలలో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.అలాగే త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపన చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మేమే చేస్తాం అని అన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం లో పబ్బ ఉమకు బాధ్యతలు



**హసన్పర్తి,ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా ముచ్చర్ల నాగారం గ్రామానికి చెందిన పబ్బ ఉమ రాజేందర్ గౌడ్ను నియమించారు. ఈ విషయాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిని కాపాడడంలో మహిళలు పురుషులతో సమానంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మహిళల భాగస్వామ్యం సంఘానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తన నియామకంపై పబ్బ ఉమ రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ, రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బండి రంజిత్ గౌడ్, హసన్పర్తి మండల అధ్యక్షుడు మోటపోతుల రాజు, మండల కార్యదర్శి సంతోష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కల్లుగీత కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

### బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల ఎల్ ఓ సి కాపీని అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు.



**వర్ధన్నపేట/ఐనవోలు ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం నందు ఐనవోలు మండలం పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన పెండ్లి శ్రీనివాస్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన ఎల్ ఓ సి కాపీని ఎమ్మెల్యే నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్ ఓ సి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్ వో సిల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితడు పెండ్లి శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.

# మంచినీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### -డీపీఓ కల్పన, ఏఈ పబ్లిక్ హెల్త్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎఈ సురేందర్,ఆర్డీఓ ఉమారాణి




**నర్సంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గంలో మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నర్సంపేట మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్లతో , అధికారులతో ఉమ్మడిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి సరఫరా లో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య ఏర్పడితే అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సమన్వయంతో అట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులతో విడివిడిగా చర్చించి, సుదీర్ఘంగా సమావేశం నిర్వహించి, అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మిషన్ భగీరథ ఈఈ సురేందర్,పబ్లిక్ హెల్త్ ఎఈ సుచరణ్,ఆర్డీఓ ఉమారాణి,మునిసిపల్ కమిషనర్ కాటం భాస్కర్,అన్ని మండలాల తహసీల్దార్లు,ఎంపీడీలు, మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి


**నర్సంపేట ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) :** గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనేది ప్రభుత్వ ఆస్తి. అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులనే ధ్వంసం చేసినట్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత దురదృష్టకరం ఖండనీయమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయి నాయకుడి క్యాంపు కార్యాలయంపైనే ఇలాంటి దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో సాధారణ ప్రజలకు భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం ప్రదర్శించడం అత్యం త గర్హనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కఠిన చర్య లు తీసుకోవాలని ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు...

# ఉరుములు మెరుపుల మధ్య కొన్నిచోట్ల వర్షం పో చిరుజల్లులు

### వరి కోత. జొన్న పంటల రైతుల గుండెల్లో ఆందోళన

**కల్హే ర్.4.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** కల్హేర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతోన్నా ప్రజలకు సాయంత్రం వేళ ఉపశమనం లభించింది. ఒకవైపు ఎండల నుంచి ఉపశమనం లభించినప్పటికీ, చేతికి వచ్చే దశలో ఉన్న పంటలపై ఈ అకాల జల్లులు ఎలాంటి ప్రభావం చూపుతాయోనని రైతులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వర్షంతో తడవకుండా ఉండడానికి టాపిక్లను ఉపయోగించడం మరియు దానిని తడవకుండా కాపాడడానికి రకరకాల ప్రయత్నాలు వేసుకోవడంలో నిమజ్జనం ఉన్నారు.

# 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ చేసిన అబ్బర్వర్లు శేఖర్ రావు, అబ్బిడి రాజిరెడ్డి



**వర్ధన్నపేట ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆయూబ్ ఆధ్వర్యంలో 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక కోసం ఆశావాహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 3, 14, 43 డివిజన్ల ఇంచార్జీలు నిమ్మాని శేఖర్ రావు , శ్రీ అబ్బిడి రాజిరెడ్డి ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమం ప్రారంభంలో పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఇంచార్జీలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ బలోపేతం లక్ష్యంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో డివిజన్ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను చేపట్టిందన్నారు. పార్టీ కష్టకాలంలో నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన నాయకులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డివిజన్ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమని, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తగిన గౌరవం, అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కేసీఆర్ కార్యాలయం పై దాడి యావత్ తెలంగాణ మీద జరిగినట్లే

### గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఇదేనా మీ ప్రజా పాలన

### జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి న్యూస్):** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి యావత్ తెలంగాణ మీద దాడి చేసినట్లు భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి.. సీఎం రేవంత్ రెడ్డి గుండాయిజం పరి పాలనను ప్రోత్సహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం.. ఇదేనా మీరు ప్రజలకు అందిస్తున్న పాలన అని మేము ప్రశ్నిస్తున్నా మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో శాంతిభద్రతలు కూడా లోప భూయిష్టంగా మారాయి. గజ్వేల్ కార్యాలయం పై జరిగిన దాడి ఇందుకు నిదర్శనం. ఇలాంటి అరాచక పరిపాలనను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక వాటిని డైవర్షన్ చేసేందుకు హింస రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. మళ్లీ ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరిస్తున్నా మన్నారు.